జనం కోసం..
అక్షర సమరం

# ఇది సంగతి

సంపుటి - 1 | సంచిక - 357 | 6 మే 2024 | హైదరాబాద్ | సోమవారం | పేజీలు 4





# పోలీసుల కార్డెన్ సెర్చ్

- సయ్యద్ మొబిన్, ఇదీ సంగతీ



డీసీపీ సౌత్ జోన్ స్నేహ మెహరా ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో అడిషనల్ డీసీపీ జహంగీర్, బహదూర్‌పురా ఏసీపీ యాదగిరి స్వామి, ఎస్‌హెచ్‌వో ఆర్. రఘునాథ్, హైదరాబాద్ సిటీ పోలీసులు పాల్గొన్నారు. బహదూర్‌పురా, కిషన్‌బాగ్ నుంచి అసద్‌బాబానగర్ ఢిల్లీ స్వీట్‌హౌస్ లైన్, న్యూటన్ స్కూల్ లైన్ తదితర ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పార్లమెంట్ ఎ న్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించామని అంతేకాకుండా ప్రజలకు అవగాహన కూడా కల్పించామని తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో 46 వాహనాలను పోలీసులు సీజ్ చేసినట్లు తెలిపారు.



# ధరలపెరుగుదలకు బీజేపీ కారణం

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి

మీ చేతిలో చావు దెబ్బ తినటానికే మన పార్టీలో గెలిచిన అభ్యర్థిని మళ్లీ నిలబెట్టిన కాంగ్రెస్. మాకు 10-12 సీట్లు ఇస్తే చాలు. మళ్లీ రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారు రోడ్ షోలో కే టి ఆర్. నేను చెప్పేవి తప్పని నిరూపిస్తే కిషన్ రెడ్డి మొఖం మీద నా రాజీనామా విసిరి కొడుతా. సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ కి మద్దతుగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని రామ్ నగర్ చౌరస్తాలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎల్.ఏ ముఠా గోపాల్ , బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ , రామేశ్వర్ గౌడ్ , బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెసోళ్లు ఎన్ని హామీలిచ్చిన మీరు నమ్మలేదు.గ్రేటర్ హైదరాబాద్ లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చారు.సిగ్గులేకుండా రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేసినా అని హెూర్డింగ్ లు పెట్టుకున్నాడు. పాపం రాహుల్ గాంధీకి ఏమీ తెలియదు. ఏమీ తెలియదన్న విషయం కూడా ఆయనకు తెల్వదు.

- రాహుల్ గాంధీతో కూడా మహిళలకు రూ. 2500 లు ఇస్తున్నట్లు అబద్దాలు చెప్పించిన్రు.మహిళలకు రూ. 2500, వృద్ధులకు 4 వేలు, తులం బంగారం, నిరుద్యోగ భృతి, స్కూటీలు వచ్చినయా?..మీ చేతిలో చావు దెబ్బ తినటానికే మన పార్టీలో గెలిచిన అభ్యర్థిని మళ్లీ నిలబెట్టిన్రు.మొన్న కాంగ్రెస్ కు ఎట్ల బుద్ది చెప్పిన్రో మళ్లీ వాళ్లకు సిగ్గు వచ్చే విధంగా ఈ ఎన్నికల్లో బుద్ది చెప్పాలె. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి అయి ఐదేళ్లు అయ్యింది. పైసా తెచ్చిండా?



- కరోనా టైమ్ లో పేదవాళ్లకు పద్మారావు గౌడ్ గారు భోజనం పెడితే... కిషన్ రెడ్డి కుర్ కురే ప్యాకెట్లు పంచిండు.
- ముషీరాబాద్ కు, సికింద్రాబాద్ రాలే...ఒక్క సింటెక్స్ ట్యాంక్ మాత్రం ఓపెన్ చేసిండు.కేసీఆర్ ఉ న్నప్పుడే బాగుండే అని అనుకునేటోళ్లకు ఒక ఉపాయం చెబుతా.మాకు 10-12 సీట్లు ఇస్తే చాలు. మళ్లీ రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారు.
- కొత్త పెట్టుబడులు తెచ్చే మొఖం లేదు. ఉన్న పెట్టుబడులు కాపాడే తెలివి లేదు.ఈ దుర్మార్గుల చేతిలో రాష్ట్రం ఆగమైపోతోంది.
- అన్న అంటే మీ ముందు ఉండే నాయకుడు పద్మారావు గౌడ్ ని గెలిపించాలె.గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి.దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా?.
- కేసీఆర్ ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండు.
- వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు.దేవుళ్లకు సేవ చేయటమే గొప్ప పని అయితే...కేసీఆర్ కన్నా గొప్ప పని ఎవరు చేసిన్రు.
- ఒక్క ఆలయం కట్టినందుకే మోడీకి ఓటు వేస్తే...మరి యాదాద్రితో పాటు ఆధునిక దేవాలయాలు కట్టినందుకు కేసీఆర్ ఓటు వేయొద్దా?.
- పదేళ్లలో ప్రధాని చెప్పుకోవటానికి చేసిన ఒక్క పని అయినా ఉందా?
- అబ్ కీ బార్ 400 అంటున్నారు. మళ్లీ మోడీ గెలిస్తే పెట్రోల్ ధరలు రూ. 400 అవుడు ఖాయం.
- మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది.మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్ ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు.రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. 14 లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు.
- నేను చెప్పింది తప్పని నిరూపిస్తే కిషన్ రెడ్డి మొఖం మీద నా రాజీనామా విసిరి కొడుతా.
- కానీ కొందరు బేవకూఫ్ లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అంటారు.2014, 2019 లో బీజేపీని రాష్ట్రంలో ఓడించింది బీఆర్ఎస్సే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల, బండి సంజయ్, అర్వింద్, సోయం బాపురావు, రఘునందన్ రావు ను ఓడించింది బీఆర్ఎస్సే.సికింద్రాబాద్ లో కాంగ్రెస్ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టింది. కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది బీజేపీకే పోతుంది. మనసులో ప్రేమ ఉ ంటే కచ్చితంగా బయటకు వచ్చి ఓటు వేయాలె. లేదంటే మళ్ల పెట్రోల్ రూ. 400 లు చేసే వాళ్లు గెలుస్తారు. అని మండిపడ్డారు.

జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి - 1 | సంచిక - 356 | 6 మే 2024 | హైదరాబాద్ | సోమవారం | పేజీలు 4

# పజ్జన్న ప్రచార జోరు..

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి



విలువల ఆధారిత రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చూస్తున్నాను అని అన్నారు బీఆర్ ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్. ఆదివారం సాయంత్రం ఖైరతాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గం పరిధిలోని సోమాజిగూడ, ఎం ఎస్ మక్తా, బీ.ఎస్. మక్త తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. వివిధ బస్తీల్లో పద్మారావు గౌడ్ కు స్థానికులు బ్రహ్మరథం పట్టి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ జంట నగరాలలోని అన్ని ప్రాంతాలతో తనకు సంబంధాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల సమస్యల పట్ల అవగాహన ఉందని తెలిపారు. సితాఫలమండీ లోని తన కార్యాలయం ద్వారా గతంలో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా వివిధ నియోజకవర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానని తెలిపారు. విలువల ఆధారిత రాజకీయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నానని తెలిపారు. నిరంతరం ప్రజలతో అనుబంధం కలిగి ఉంటానని, ఎంపీ గా తనకు అవకాశం కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. నేతలు ఎం.ఎం. శ్రీనివాస్, గజ్జల నగేష్, మన్నే గోవర్ధన్, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్ వెల్డండ వెంకటేష్

ఎన్నికల హడావిడిలో కూడా ప్రజా సమస్యలు ప్రజల దగ్గరకు వెళ్లి మరీ తెలుసుకుంటున్నా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ డి.వెల్దండ వెంకటేష్. ఎన్నికల వేళ ఇలా ప్రజా కోసం ఉంటారా అని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫిల్మ్ నగర్ లోని గౌతమ్ నగర్ చౌరస్తాలో హెచ్.ఎమ్.డి.ఎ ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు చలివేంద్రాన్ని పర్యవేక్షించారు. ఇది పెట్టినప్పటి నుండి సరైన వసతులు సమకూర్చడంలేదని, అలాగే తాగు నీరు సరిపడా అందుబాటులో లేవని స్థానికులు కార్పొరేటర్ కి తెలిపారు. కార్పొరేటర్ వెంకటేష్ దీనికి సంబంధించిన అధికారులతో మాట్లాడి పూర్తి వసతులతో సరిపడా తాగునీరు అందుబాటులో ఉండేలా చూస్తానని వెంకటేష్ తెలిపారు. ఎన్నికల వేళ ప్రజలను ప్రజా సామస్యలను కూడా పట్టించుకునే కార్పొరేటర్ వెంకటేష్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి



## బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్‌లో విప్లవ్ కుమార్ ప్రచారం

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ని బంజారాహిల్స్ డివిజన్ ఎన్ బీ టీ నగర్ లో సాయంత్రం బీ ఆర్‌ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి టీ పద్మారావు గౌడ్‌ను బల పరుస్తూ కె విప్లవ కుమార్ పాదయాత్ర లో పాల్గొని బీర్‌యస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున బీ ర్ యస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు పెద్దయెత్తున డప్పు వాయిద్యాలతో భారీ ఎత్తున పాల్గోన్నారు.

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి

## జూబ్లీహిల్స్ డివిజన్‌లో..



బీఆర్‌ఎస్ పార్టీ కింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ లో ప్రచారంలో పోటాపోటీ నెలకొంది. అభ్యర్థి లేకుండానే బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు కార్పొరేటర్ వెల్డండ వెంకటేష్ ఆధ్వర్యంలో సైనికుల్లా పనిచేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి

# దానం నాగేందర్‌కు మద్దతుగా..



సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా జూబ్లీహిల్స్ డివిజన్ లో అంబేద్కర్ నగర్ రోడ్ నెం 46, ఇంద్రనగర్, జవహర్ కాలనీలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ మామిడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి , అనంతరం ఇంటింటికీ పాదయాత్రలో పాల్గొని దానం నాగేందర్‌కు మద్దతుగా హస్తం గుర్తు కి ఓటు వేయాలని ప్రచారం చేశారు. బస్తీ సంక్షేమ సంఘం నాయకులు అశోక్, ప్రభాకర్, శివకుమార్, వెంకటేష్, స్వామిగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రుద్రముని, చంద్రకళ, దీప, శ్యామ్, రాఘవులు, శివ, మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి



ఖైరతాబాద్ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్ డివిజన్ లోని పలు బస్తీలలో కార్పొరేటర్ డి వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో బీ ఆర్‌ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి టీ పద్మారావు గౌడ్ కోసం ప్రచారం లో ఫైర్ కనబరుస్తున్నా నిక్కసైనా బీ ఆర్ ఎస్ కార్యకర్తలు. పాదయాత్ర లో పాల్గొని బీ ర్ యస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ పాదయాత్రలో బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.



- హైదరాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి

సోమవారం
6 మే 2024

# ఇదీ సంగతి

జనం కోసం.. అక్షర సమరం

# కట్టుదిట్టమైన భద్రత నడుమ కంట్రోల్ యూనిట్ల తరలింపు

**పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్**









(నిజామాబాద్ ఇదీసంగతి)

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుండి నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు అదనపు కంట్రోల్ యూనిట్లు తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ తరలింపు ప్రక్రియ నిర్వహించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ ఐ సీ హాల్ లో సప్లిమెంటరీ రాండమైజేషన్ జరిపారు. ఆ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లను నియోజకవర్గాల బాధ్యులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కంట్రోల్ యూనిట్లను తరలించారు. వాస్తవానికి ఇప్పటికే అన్ని సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే కమిషనింగ్ ప్రక్రియ సందర్భంగా పలు కంట్రోల్ యూనిట్లలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అదనపు కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అదనపు ఈవీఎం లు సెక్టోరల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే ఈవీఎం ను కేటాయిస్తారని అన్నారు. ఈ ప్రక్రియలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పౌర హక్కులు అత్యంత ప్రమాదంలో ఉన్నాయి

## ప్రొ. గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు, పౌర హక్కుల సంఘం




(నిజామాబాద్ ఇదీసంగతి)

పౌర హక్కుల సంఘం (సీఎల్సీ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మువ్వా నాగేశ్వరరావు సంస్మరణ సభ ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది. సీఎల్సీ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంస్మరణ సభకు జిల్లా ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా వచ్చిన పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ... జిల్లా పౌర హక్కుల ఉద్యమంలో కామ్రేడ్ మువ్వా నాగేశ్వరరావు క్రియాశీలకంగా పని చేశారన్నారు. పోలీసు, రాజ్య నిర్బంధం, సవాళ్లతో కూడిన జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో సుదీర్ఘకాలం పనిచేయడం గొప్ప విషయమన్నారు. మువ్వా నాగేశ్వరరావు మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటన్నారు. దేశంలో గత పదేళ్ళుగా పౌరహక్కులు మరింత ప్రమాదంలో పడ్డాయన్నారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులు, ఆదివాసీలు తీవ్రమైన వివక్షను, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర పారామిలిటరీ బలగాలు అమాయక ఆదివాసీలను కాల్చి చంపుతున్నాయన్నారు. చత్తీస్ గడ్ దండకారణ్యంలో గల లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపదపై కన్నేసిన మోడీ ప్రభుత్వం, ఆదివాసీలపై కక్ష కట్టిందన్నారు. ఆదివాసీలను చంపి, లేదా వారిని అడవుల నుండి తరిమేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు చేస్తుందన్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఎన్కౌంటర్లన్ని అందులో భాగమేనన్నారు. ఫాసిస్టు, నియంతృత్వ మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు తమ కోసం కాకుండా, దేశ ఖనిజ సంపదను కాపాడుకోవడం కోసం పోరాడుతున్నారన్నారు. వారిపై జరుగుతున్న రాజ్య హింసను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ప్రజల, పౌర హక్కుల కోసం, దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం రాజీ లేకుండా పోరాడడమే కామ్రేడ్ మువ్వా నాగేశ్వరరావుకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు వి.సంఘం, ఆల్గోట్ రవీందర్, మువ్వా సురేష్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు కే.రామ్మోహన్ రావు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐపీకేఎమ్మెస్ జిల్లా అధ్యక్షులు సాయగౌడ్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, అరుణోదయ నాయకులు కే.గంగాధర్ తదితరులు మాట్లాడారు. పౌర హక్కుల సంఘం నాయకులు కే. బీక్ సింగ్, జలంధర్, శంకర్, ప్రవీణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సల్ల సత్యనారాయణ, చంద్రశేఖర్, వెంకన్న, సిర్ప లింగం, కల్పన, గంగారాం, కే.గణేష్, విటల్, రమేష్, కిషన్, మురళి తదితరులు పాల్గొన్నారు.



# కారల్ మార్క్స్‌కు సీపీఐఎమ్ఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) విప్లవనివాళి



(నిజామాబాద్ ఇదీసంగతి)

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా సీపీఐఎమ్ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఆవరణలో విప్లవ నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా సీపీఐఎమ్ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీలో జన్మించాడన్నారు. బెర్లిన్ యూనివర్సిటీ నుండి 1841 లో డాక్టరేట్ సాధించిన మార్క్స్ , అనతికాలంలోనే ప్రపంచం గర్వించదగ్గ మహామేధావిగా ఎదిగాడన్నారు. మార్క్స్ యొక్క విస్తృతమైన పరిశోధనలు, కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడి రచనలు చరిత్ర గతిని మార్చి, నూతన చరిత్రను నిర్మించాయన్నారు. మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని దారి చూపుతుందని తెలియజేశారు. అసమానతల అంతం కోసం చివరిదాకా సాగడం, సమ సమాజాన్ని నిర్మించడమే కారల్ మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎమ్ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నరేందర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయ గౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు మల్లేష్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గణేష్, పార్టీ డివిజన్ నాయకులు బి.మురళి, కల్పన, మోహన్, విఠల్ ప్రజా సంఘాల నాయకులు సాయిబాబా, జలంధర్, భాస్కరస్వామి, లలిత అమూల్య, గంగాధర్, గోపి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు మాని రైతులకు మేలు చేసే పనులు చేయండి







(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ ఎంపీ సీటు టిఆర్ఎస్ దే బాజిరెడ్డి గోవర్ధన్ విజయం ఖాయం మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఎంపీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం 44వ డివిజన్ పోచమ్మ గల్లీ పోచమ్మ గుడి వద్ద నుండి వద్ద నుండి ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు మానుకొని ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలి పార్లమెంట్ ఎలక్షన్లు ఉన్నాయని నోటికి ఏది వస్తే అదే మాట్లాడుతున్నారు.గతంలో ఆరు గారెంటుల పేరుతో ప్రజలను మోసం చేసి గెలిచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఫ్రీ బస్సు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు.కరెంటు లేక నీళ్లు లేక రైతులు అల్లాడిపోతుంటే ఆగస్టు 15న రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారు.మళ్లీ ఉద్యమం మొదలవుతుంది . బిఆర్ఎస్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ బాజీ మెజార్టీతో గెలవనున్నారు నిజాంబాద్ అర్బన్ లో భారీ మెజార్టీ తీసుకొచ్చే బాధ్యత మనది. ప్రతి కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉంది .బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి... 6 గ్యారంటీలు తెచ్చే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు... పశు బోర్డు తెచ్చేద్దాము అరవింద్ కు లేదు ప్రశ్నించే గొంతును గెలిపించి ఢిల్లీలో గొంతు విప్పేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతి కిరణ్,44వ డివిజన్ అధ్యక్షులు నీలగిరి రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, సుదాం రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.




## పొరపాట్లకు తావులేకుండా ఈవీఎంల కమిషనింగ్

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ● ఆర్మూర్, బాల్కొండ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సందర్శన ● పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ తీరు పరిశీలన





(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఎన్నికలలో పోలింగ్ నిర్వహణ కోసం చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆర్మూర్, బాల్కొండ శాసనసభా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో నిర్వహిస్తున్న కమిషనింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను సక్రమంగా అమర్చాలని, ఏమాత్రం ఏమరుపాటును ప్రదర్శించరాదని హితవు పలికారు. గందరగోళానికి తావులేకుండా పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. కాగా, ఆర్మూర్, భీంగల్ పట్టణాలలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంపీడీఓ కార్యాలయాలు, విశ్రాంత ఉద్యోగుల భవన్ లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను సైతం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వస్తున్న వారికి హెల్ప్ డెస్క్ ద్వారా సహకారం అందించాలని, ఓటరు డిక్లరేషన్ ఫారంను, ఓటరు జాబితాలో క్రమ సంఖ్య, పార్ట్ నెంబరు సరి చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.





## వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



(నిజామాబాద్, ఇదీ సంగతి)

నిజామాబాద్ నగరంలోని తుబ్బ బైపాస్ రోడ్డు కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొక వ్యక్తి కాలికి గాయాలయ్యాయి. సిమెంటు మిక్సింగ్ చేసే లారీ బైకు ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మరొక వ్యక్తి రెండు మూడు రోజుల్లో అబ్రాడ్ వెళ్ళేది ఉండి మృతిడు ఖానాపూర్ కు చెందిన కిరణ్, మరొకరి గాయాలైన వ్యక్తి పేరు రాకేష్ ఆ గుర్తించారు. మీరు ఆదర్శనగర్ కి చెందిన వారిగా గుర్తించారు ఈ విషయం తెలుసుకున్న యువకున్ని మిత్రులు కాలనీవాసులు హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లగా మిక్సింగ్ మిషన్ లారీ డ్రైవర్ లారీ ఆపి పారిపోయినట్టుగా తెలిపారు.

ఇదీ సంగతి
జనం కోసం..
అక్షర సమరం

# ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేరుస్తా

## ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి





ఆర్మూర్,(ఇదీ సంగతి)

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక దృష్టి సారించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్లో విలేకరులతో ఇష్టగోష్టిగా మాట్లాడుతూ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చేకూరయని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో ఆర్మూర్ జర్నలిస్టులకు చేసిందేమీ లేదని వారన్నారు. అతికొద్ది రోజుల్లోనే గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తూ, విద్యుత్ లైను అమలు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు, ఇప్పటివరకు ఎటువంటి లబ్ది పొందని వారికి యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెలదేవి అయ్యప్ప శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్ల్యూ, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి, కౌన్సిలర్ లు కొంతం మురళి చిట్టి రెడ్డి గారు, రాజు భాయ్ పాల్గొన్నారు.



# అమితా షాకు స్వాగతం పలికిన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ



నిజామాబాద్ (ఇదీ సంగతి)

నిజామాబాదు పార్లమెంట్ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి గెలుపునకై ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ స్వాగతం పలికారు.

# కేసీఆర్ జిల్లా పర్యాటన భాగంగా ప్రధాన కూడల వద్ద పరిశీలన





నిజామాబాద్ (ఇదీ సంగతి)

ఎంపీ ఎన్నికల సందర్భంగా రేపు నిజామాబాద్ నగరం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న బస్సు యాత్ర సందర్భంగా నెహ్రూ పార్క్ లో కూడళ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మరియు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తదితర కార్యకర్తలు పర్యావేక్షించారు.

# ముషీరాబాద్ రోడ్ షోలో కేటీఆర్

హైదరాబాద్ (ఇదీ సంగతి)

సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కి మద్దతుగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని రామ్ నగర్ చౌరస్తాలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎల్.ఏ ముఠా గోపాల్ , బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ , రామేశ్వర్ గౌడ్ , బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెసోళ్లు ఎన్ని హామీలిచ్చిన మీరు నమ్మలేదు.గ్రేటర్ హైదరాబాద్ లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చారు.సిగ్గులేకుండా రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల్లో ఐదు అమలు చేసినా అని హోర్డింగ్ లు పెట్టుకున్నాడు. పాపం రాహుల్ గాంధీకి ఏమీ తెలియదు. ఏమీ తెలియదన్న విషయం కూడా ఆయనకు తెలియదని అన్నారు. రాహుల్ గాంధీతో కూడా మహిళలకు రూ. 2500 లు ఇస్తున్నట్లు అబద్దాలు చెప్పించిన్రు.మహిళలకు రూ. 2500, వృద్ధులకు 4 వేలు, తులం బంగారం, నిరుద్యోగ భృతి, స్కూటీలు వచ్చినయా?..మీ చేతిలో చావు దెబ్బ తినటానికే మన పార్టీలో గెలిచిన అభ్యర్థిని మళ్లీ నిలబెట్టిన్రు.మొన్న కాంగ్రెస్ కు ఎట్ల బుద్ది చెప్పిన్రో మళ్లీ వాళ్లకు సిగ్గు వచ్చే విధంగా ఈ ఎన్నికల్లో బుద్ది చెప్పాలె. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి అయి ఐదేళ్లు అయ్యింది. పైసా తెచ్చిండా అని అన్నారు. కరోనా టైమ్ లో పేదవాళ్లకు పద్మారావు గౌడ్ భోజనం పెడితే... కిషన్ రెడ్డి కుర్ కురే ప్యాకెట్లు పంచిండన్నారు.ముషీరాబాద్ కు, సికింద్రాబాద్ రాలే...ఒక్క సింటెక్స్ ట్యాంక్ మాత్రం ఓపెన్ చేసిండు.కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అని అనుకునేటోళ్లకు ఒక ఉపాయం చెబుతా.మాకు 10-12 సీట్లు ఇస్తే చాలు. మళ్లీ రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారు. కొత్త పెట్టుబడులు తెచ్చే మొఖం లేదు. ఉన్న పెట్టుబడులు కాపాడే తెలివి లేదు.ఈ దుర్మార్గుల చేతిలో రాష్ట్రం ఆగమైపోతోందన్నారు. అన్న అంటే మీ ముందు ఉండే నాయకుడు పద్మారావు గౌడ్ ని గెలిపించాలన్నారు.
కేసీఆర్ ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండన్నారు. వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు.దేవుళ్లకు సేవ చేయటమే గొప్ప పని అయితే...కేసీఆర్ కన్నా గొప్ప పని ఎవరు చేసినన్నారు. ఒక్క ఆలయం కట్టినందుకే మోడీకి ఓటు వేస్తే...మరి యాదాద్రితో పాటు ఆధునిక దేవాలయాలు కట్టినందుకు కేసీఆర్ ఓటు వేయొద్దా?. పదేళ్లలో ప్రధాని చెప్పుకోవటానికి చేసిన ఒక్క పని అయినా ఉందా? పప్పు, ఉప్పు, చింతపండు నూనె ధరలు పెరిగినయ్. అందుకే ఈయన పిరమైన ప్రధాని అంటున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు. మళ్లీ మోడీ గెలిస్తే పెట్రోల్ ధరలు రూ. 400 అవుడు ఖాయంఅన్నారు. మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది.మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్ ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు.రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. 14 లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే కిషన్ రెడ్డి మొఖం మీద నా రాజీనామా విసిరి కొడుతానన్నారు. ఒక్క ప్రాజెక్ట్ తేలేదు. అలాంటి పార్టీతో కలిసే ఖర్మ మాకుందా? కానీ కొందరు బేవకూఫ్‌లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అంటారు.2014, 2019 లో బీజేపీని రాష్ట్రంలో ఓడించింది బీఆర్ఎస్సే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల, బండి సంజయ్, అర్వింద్, సోయం బాపురావు, రఘునందన్ రావును ఓడించింది బీఆర్ఎస్సే.సికింద్రాబాద్ లో కాంగ్రెస్ డమ్మీ క్యాండిడేట్‌ను పెట్టింది. కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది బీజేపీకే పోతుంది.సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్. సెక్యులర్ లీడర్ కేసీఆర్. మనసులో ప్రేమ ఉంటే కచ్చితంగా బయటకు వచ్చి ఓటు వేయాలన్నారు.



Published by **NARSA GOUD** on behalf of **IDEE SANGATHI** Publications Ltd., at H.No.12-64, Gouds Colony, (V) Khanapur, MDL&Dist.Nizamabad-503003, Telangana. and printed by him at SUPRIYA Offset Printers, Thumma Buchaiah Complex, Jawahar Road, Pusalagally, Nizamabad-503001, Telangana. **RNI Regd.No. TELTEL/2013/49476**. Phone: 9575696666,
Editor: **NARSA GOUD**, Responsible for selection of News under the PRB ACT.